ప్రజాశక్తి

ఆదివారం 12 జనవరి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

- హైదరాబాద్ నుండి భారీగా తరలివస్తున్న జిల్లా వాసులు
- జిల్లా నుంచి ఇతర జిల్లాలకూ ప్రయాణాలు

బస్సులు, రైళ్లు రద్దీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. శనివారం ఉదయం తెలంగాణ నుంచి జిల్లాకు వచ్చిన ప్రయాణికులు గుంటూరుకు చేరుకుని గుంటూరు నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో గుంటూరు బస్టాండ్‌లో చాలినన్ని బస్సుల్లేక ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ఒకవైపు గుంటూరు నుంచి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు, మరొక వైపు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చే వారితో జిల్లాలోని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు శనివారం రద్దీగా కన్పించాయి. ఇదే సమయంలో ప్రజలకు ప్రయాణ కష్టాలు వెంటాడుతున్నాయి.

ప్రజల అవసరాల మేరకు బస్సులు, రైళ్లు అందుబాటులో ఉండటంలేదు. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఎక్కువగా ఇతర ప్రాంతాలకు పంపడం వల్ల జిల్లాలోని ఆర్డీనరీ సర్వీసులను ప్రధాన మార్గాలకు మళ్లించాల్సి వచ్చింది. దీంతో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే సర్వీసుల సంఖ్య తగ్గింది. గుంటూరు నుంచి విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, నెల్లూరు తదితర ప్రాంతాలకు తరలి వెళ్లారు. కొంతమంది తెలంగాణలోని ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాలకు కూడా రిజర్వేషన్లు చేయించుకున్నారు. ఒకేసారి ఎక్కువమంది రిజర్వేషన్ల కోసం ప్రయత్నిస్తుండటంతో రైళ్లు కూడా ఖాళీగా ఉండటం లేదు. రైళ్లలో జనరల్ బోగీలు తగ్గించడం, స్లీపర బోగీలు తగ్గించి ఏసీ బోగీలు పెంచడం వల్ల సామాన్యులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

విద్యాసంస్థలకు శుక్రవారం నుంచి నుంచి సెలవులు ఇచ్చినా తల్లిదండ్రులకు శనివారం నుంచి సెలవులు కావడంతో ఎక్కువ మంది శనివారం ఉదయం నుంచి ఇతర ప్రాంతాలకు బయలు దేరారు. రిజర్వేషన్లు లేని వారు టిక్కెట్లకోసం రైల్వేస్టేషన్లలో పడిగాపులు పడటం, క్యూలైన్లలో ఎక్కువ సేపు నిలబడటం కన్పించింది. కరెంటు రిజర్వేషన్లకూడా చాలామంది క్యూకట్టారు. తత్కాల్ టిక్కెట్ల కోసం కూడా పెద్ద సంఖ్యలో ప్రయాణికులు వచ్చారు. రాష్ట్రంలోని అన్ని మార్గాల వైపు ఈనెల 18 వరకు రాను పోను బెర్తులన్నీ నిండిపోయాయి. ప్రధానంగా ఆయా పట్టణాల్లో సాఫ్టువేర్ రంగంలో స్థిరపడిన వారు సొంత ఊళ్లకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా రైళ్లలో రిజర్వేషన్లు దొరక్క

2లో

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు

దహనం చేయాలని సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పదేపదే విద్యుత్ భారాలు మోపడానికి నిరసనగా సోమవారం భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. సిఎం చంద్రబాబు ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చాక మాట తప్పారని, ఆరు నెలల్లోనే దాదాపు రూ.15వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. ఈనెలలో వచ్చిన కరెంట్ బిల్లులో 2022 ఏప్రిల్, 2023 ఏప్రిల్‌లో వినియోగించుకున్న కరెంట్‌కు ఛార్జీలు వసూలు చేశారని పేర్కొన్నారు. ఇటీవలే 2024లో నవంబర్‌లో చెల్లించిన కరెంటు బిల్లులకు కూడా సర్దుబాటు ఛార్జీలపేరుతో ప్రజలపై భారాలు మోపారని, రానున్న కాలంలోనూ ఈ బాదుడు ఆగిపోయే పరిస్థితి లేదని తెలిపారు. ఈ నెలలో చెల్లించిన విద్యుత్ బిల్లులకు కూడా వచ్చే నెలలో సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని విమర్శించారు. అసాధారణంగా పెరుగుతున్న విద్యుత్ బిల్లులకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యతని, విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ప్రజలందరూ విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో దహనం చేసి నిరసన తెలపాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రజలపై దొడ్డిదారిన విద్యుత్ భారాలు మోపటం మానుకోవాలని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని నేతాజి డిమాండ్ చేశారు.

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి

గుంటూరు కౌన్సిల్ భేటీపై ప్రతిష్టంభన

కోడి పందేల బరి ధ్వంసం

ప్రజాశక్తి - కొల్లిపర : సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, ఇతర జూదాల నిర్వహణ కోసం చేసుకున్న ఏర్పాట్లను పోలీసులు నిలువరించారు. మండలంలోని బొమ్మువాని పాలెం పొలాల్లో కోడిపందాల బరులు, టెంట్లు, వేదికలు, టెంట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇది తెలిసిన ఎస్ఐ కోటేశ్వర రావు తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ట్రాక్టర్‌ను తెప్పించి టెంట్లను పడవేయించడంతోపాటు ఇతర ఏర్పాట్లను నిలువరించారు. జూదాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు, జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

అష్టమ వసువు నాటకంలో ఓ సన్నివేశం

నాటక రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం

నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ - రెండోరోజూ అలరించిన నాటకోత్సవాలు

8లో

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

- 2 లో

పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. కోడి పందేలా నివారణపై కలెక్టరేట్ నుండి తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్షించారు. కోడి పందేలు నిర్వహించటం జంతుహింస నివారణ చట్టం-1960, ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం 1974 ప్రకారం నేరమన్నారు. వాటిని అరికట్టటానికి ప్రతి మండలంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేసి, కోడి పందేలా నిర్వహణను నివారించటానికి అవగాహన కల్పించటంతోపాటు, నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. 17వ తేదీ వరకూ బృందాలు గ్రామాల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోడిపందేలపై అవగాహన పోస్టర్ ఆవిష్కరించారు. డిఆర్ఓ ఖాజావలి, పశు సంవర్ధక శాఖాధికారులు పాల్గొన్నారు.

బస్సులు, రైళ్లు రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

బస్సులను ఆశ్రయిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి కూడా జిల్లాకు వేలాది మంది తరలి వస్తున్నారు. దీంతో ఖాజా టోల్ గేటు వద్ద కూడా గత రెండు రోజులుగా వాహనాల రద్దీ పెరిగింది.

సికింద్రాబాద్ నుంచి వస్తున్న అన్ని రైళ్ల రద్దీగానే గుంటూరుకు వచ్చాయి.శబరి,పల్నాడు, నారాయాణిద్రి, చెన్నై, విశాఖ తదితర ఎక్స్‌ప్రెస్‌లలో ఎక్కువ మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఇతర ఉద్యోగులు కుటుంబాలతో గుంటూరుకు చేరుకున్నారు. గుంటూరు నుంచి తిరుపతి వైపు, నంధ్యాల, అనంతపురం, బెంగుళూరు, చెన్నై మార్గాలకు వెళ్లే రైళ్లన్నీ రద్దీగా వెళ్లాయి. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి కూడా ఉమ్మడి జిల్లాకు చెందిన వారు సంక్రాంతికి సొంతూళ్లకు రావడం అనవాయితీగా వస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబసభ్యులు తమ బంధువల రాకకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బంధువులతో పాటు పలు ప్రాంతాల్లో గ్రామస్తులతో, స్థానికులతో కలిసి సంబరాలు చేసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధానంగా గుంటూరు, తాడికొండ, తెనాలి, వేమూరు, పొన్నూరు, మాచర్ల, నరసరావుపేట, చిలకలూరిపేట, పెదకూరపాడు, సత్తెనపల్లి తదితర నియోజకవర్గాలకు చెందిన ఎన్ఆర్ఐలు, సాఫ్టువేర్ ఇంజినీర్లు ఎక్కువ మంది జిల్లాకు తరలివస్తున్నారు.

ఘనంగా ఓబన్న జయంతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి ప్రాంత యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా గుంటూరులో పలు ప్రాంతాల్లో పలువురు ప్రముఖులు నివాలులర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఓబన్న చిత్రపటానికి ఎస్‌పి సతీష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళుర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. అశోక్‌నగర్ టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో, శ్రీనివాసరావుతోటలో జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

ఘనంగా ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి విద్యార్థికీ బాధ్యత, భవిష్యత్తును పాఠశాల పరిచయం చేస్తుందని, ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు చేరేవిధంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను విద్యార్థులు ఎప్పటికీ మరువకూడదని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. నరసరావుపేట మండలం చిలకలూరిపేట రోడ్డులోని ఐగ్రో ఇంటర్ నేషనల్ స్కూల్ వార్షికోత్సవం శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఎంపితోపాటు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై మాట్లాడారు. ఐగ్రో ఇంటర్ నేషనల్ స్కూల్ యాజమాన్యం అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధించడం గొప్ప విషయమన్నారు. పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్, వైస్ చైర్మన్ పల్లబోతుల మురళిబాబు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతో పాటు ఆట, ఆటలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, జాతీయ పర్వదినాల ఆవశ్యకత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, తెలుగు పండుగలు, సంస్కృతి సంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులచే మొక్కలు నాటించి సంరక్షించడం వాటి ఆవశ్యకతను వివరిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు క్రమ శిక్షణగా మెలగాలని, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, తోటి విద్యార్థుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని అన్నారు. అన్ని రంగాల్లో రాణించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు కొంత సమయం కేటాయించాలనిచ పాఠశాలలో వాతావరణ పరిస్థితులు, చదువు గురించి మాట్లాడాలని, చదువే ప్రపంచం కాకుండా బయట ఆటలు ఆడుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, ప్రిన్సిపల్ దివి శేషసాయి, వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది సాయిబాబా, విశ్వనాథ్, సాయి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పన్నుల్లేక అప్పులు.. వడ్డీలతో అవస్థలు..

ప్రజాశక్తి - దుగ్గిరాల

దళితుల ఆర్థిక స్థితిగతులపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పెదపాలెంలో శనివారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను నాయకుల వద్ద ప్రస్తావించారు. ఉపాధి హామీ పనులు సరిగా చూపడం లేదని, కూలి సైతం ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.300 ఇవ్వడం లేదని అన్నారు. డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. కూలి పనులు సరిగా లేక అప్పులు చేసి బతుకుతున్నామని, డ్వాక్రాతోపాటు వారాల వారీగా అప్పులకు వడ్డీలు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నామన్నారు. ప్రభుత్వ పథకం కింద పక్కా ఇళ్ల నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు. సర్వేలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజు, నాయకులు కె.రాజేంద్రబాబు, జి.సుధీర్, టిఎలొసి రావు, ఎన్.జ్ఞానయ్య, కె.జార్జి పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉపాధి హామీ పనుల ద్వారా ప్రభుత్వాలు ఎంతో మందికి పనులు కల్పించి వలసలను నివారిస్తున్నాయని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మండల కేంద్రం రొంపిచర్ల, మండలంలోని ఆరేపల్లిలో రెండు పశువుల షెడ్డులను, నరసరావుపేట మండలం యల్లమందలో 2 పశువుల షెడ్లను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించి మాట్లాడారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు 90 శాతం రాయితీపై గోకులం పేరిట షెడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పీడీ మూర్తి, ఎంపిడిఒ టివి కృష్ణకుమారి, టిడిపి నాయకులు కడియాల రమేష్, పులుకూరి జగ్గయ్య, గాడిపర్తి సురేష్ , కడియాల తాండవకృష్ణ పాల్గొన్నారు.

మైనార్టీల కోసం ఒక్కో భవనానికి రూ.కోటి

టిడిపి హయాంలో మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 14 ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టిందని, ఇందుకోసం ఒక్కో భవనానికి రూ.కోటి కేటాయించిందని ప్రభుత్వ సలహాదారు అహ్మద్ షరీఫ్ అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో మైనార్టీల కోసం నిర్మించిన భవనాలను ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుతో కలిసి ఆయన శనివారం పరిశీలించి మాట్లాడారు. టిడిపి చేపట్టిన పనులను అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, చంద్రబాబు పథకాలన్నింటినీ నీరుగార్చిందని ఆరోపించారు. చివరి దశలో ఉన్న భవనాలనూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఇప్పుడు మరమ్మతులకు చేయాల్సి వస్తోందన్నారు. పరిశీలనలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

పోటీల్లో భాగంగా బహుమతి పొందిన ముగ్గు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సంక్రాంతి సందర్భంగా తాడేపల్లి పట్టణంలోని డిమార్ట్ సమీపంలోని శ్రీరామ్స్ స్నేహ అవెన్యూలో అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక మహిళలు, విద్యార్థినులు భారీగా ఈ పోటీల్లో పాల్గొని ఆ ప్రాంతాన్ని రకరకాల రంగవల్లులతో అలంకరించారు. అనంతరం ఉత్తమ రంగవల్లులను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

బహుమతులు అందుకుంటున్న విజేతలు

పోటీల్లో భాగంగా బహుమతి పొందిన ముగ్గు

ప్రాపర్టీ షోను సందర్శించిన మంత్రి నాదెండ్ల

రియల్టర్లకు ఊతం : మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం సాయంత్రం సందర్శించారు. స్టాల్స్ ను పరిశీలించారు. రాష్ట్ర అభివృద్ధిలో రియల్టర్ల పాత్ర కీలకం అన్నారు. ఈ ప్రాపర్టీ షో ద్వారా నిర్మాణరంగానికి కొంత ఊపు, ఉత్సాహం వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారన్న ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రం అభివద్ధి సాధించాలంటే రియల్ ఎస్టేట్ రంగం అభివద్ధి చెందాలన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాల. నారెట్కో కు సాయం చేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. ప్రాపర్టీ షో చైర్మన్ గద్దె తిరుపతిరావు, నరెడ్కో నేషనల్ ప్రెసిడెంట్ జీవీ హరిబాబు, రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, రాష్ట్ర కార్యదర్శి మామిడి సీతారామయ్య, క్యాపిటల్ జోన్ ప్రెసిడెంట్ పెరవలి నాగ వంశీ, కార్యదర్శి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

ఐలాండ్స్‌ను అభివృద్ధి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

ఐల్యాండ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

గుంటూరు నగరంలోని ఐలాండ్స్, డివైడర్ల నిర్వహణపై ఇంజినీరింగ్ అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కమిషనర్ గాంధీ పార్క్ ఎదుట ఐలాండ్, డివైడర్లు, వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఎదుట పింక్ టాయ్‌లెట్స్, పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, పారిశుధ్యంలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయ కార్యదర్శులకు, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ఐలాండ్స్ అభివృద్ధి, నిర్వహణపై ఇంజినీరింగ్ అధికారులు దృష్టి సారించాలన్నారు. ఐలాండ్స్‌లో పచ్చదనం పెంపు, నీటి స్పింకర్ల మరమ్మతులు ఉంటే ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఆదేశించారు. టాయ్‌లెట్స్‌ని పరిశీలించి, వాటి నిర్వహణ శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుండి జిఎంసి సంక్రాంతి సంబరాలు

జిఎంసి ఆద్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో నాలుగు రోజులపాటు జరిగే సంక్రాంతి సంబరాలు ఆదివారం ప్రారంభం అవుతాయని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సంక్రాంతి సంబరాల ఏర్పాట్లపై కమిషనర్ శనివారం స్టేడియంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ముగ్గుల పోటీలు, మెహంది పోటీలు ఉంటాయన్నారు. ఇప్పటికే సంబరాల్లో నిర్వహించే వివిధ పోటీలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. సంబరాలు జరిగే స్టేడియంలో మౌలిక వసతుల ఏర్పాటుకు అధికారులు, నిర్వహణ కమిటి ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకటకృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

చర్చి ప్రహరీ కూల్చి రోడ్డు పనులు

200 మంది పోలీసులను మోహరించి చదును - పొనుగుపాడులో ఉద్రిక్తత

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని పొనుగుపాడులోని ఓ చర్చి గోడను తొలగించి రహదారి నిర్మాణం చేపట్టడం వివాదమైంది. గ్రామంలోని సర్వే నంబర్ 514 గ్రామకంఠంలోని 15 సెంట్ల స్థలంలో ఆర్‌సిఎం చర్చిని (ఫాతిమా దేవాలయం) 1903లో నిర్మించారు. ఇక్కడే రామాలయానికి 45 సెంట్లు, ముస్లిముల శ్మశాన స్థలానికి 25 సెంట్ల స్థలం ఉంది. చర్చి వెనుక భాగంలో ఖాళీగా ఉన్న స్థలంలో నుండి రహదారి నిర్మాణం కోసం అన్నదమ్ములైన గుంటుపల్లి తులసీరావు, కృష్ణ, ప్రసాద్, చంద్రమౌళి తమ రెండు కుటుంబాల రాకపోలకు చర్చి వేనక ఉన్న స్థలంలో సిసి రోడ్డు వేయాలని 2018లో కోరగా మరోవైపు సిసి రోడ్డు ఉన్నా చర్చి స్థలం నుండే రాకపోకలు ఎందుకని చర్చికి సంబంధించిన వారు అభ్యంతరం చెప్పారు. దీనిపై ఇరు పక్షాలూ కోర్టును ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో అన్నదమ్ములు నెల కిందట తమ కేసును ఉపసంహరించుకున్నారు. అయితే తాజాగా ఉన్నట్టుండి గ్రామానికి పోలీసులు, అధికారులు శనివారం సాయంత్రం చేరుకున్నారు.చర్చి ప్రహరీని పొక్లెయినర్లతో తొలగించి తూములు వేశారు. లారీలతో మట్టిని తోలించారు. దీనికి స్థానికులు అభ్యతరం చెప్పినా పట్టించుకోపోవడంతోపాటు ఇదేమిటని తహశీల్దార్, ఇతర అధికారులు, పోలీసులను ప్రశ్నించినా సమాధానం చెప్పలేదని చర్చికి సంబంధించిన ఎస్సీ కాలనీ వాసులు అంటున్నారు. తమకు సమాచారం ఏమీ ఇవ్వలేదని, ఒక్కసారిగా 200 మంది పోలీసులు మోహరించడంతోపాటు స్థానికు దుకాణాలను మూసేయించి చదును పనులు చేయించారని చర్చి ప్రెసిడెంట్ పుల్ల లుర్ధయ్య, స్థానికులు ఆరోపిస్తున్నారు. వాహనాలనూ సిద్ధంగా పెట్టుకుని హడావుడిగా పనులు చేయించారని, కేంద్ర సహాయ మంత్రి ప్రోద్బలంతోనే ఇది జరిగిందని ఆరో పిస్తున్నారు. సామా జిక, రాజకీయ కారణా లతోనే ఇలా చేశారని అంటున్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

గ్యాస్ సిలిండర్ లీకేజీతో ఎగిసిపడ్డ మంటలు

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక 16వ వార్డులోని సైసా కిరణా షాపు బజారులోని ఒక ఇంటిలో గ్యాస్ లీకేజి అయి మంటలు ఎగిసిపడ్డాయి. సదరు ఇంటిలో రెవెన్యూ కార్యాలయ ఉద్యోగి ఖాశీమ్ సైదా నివాసం ఉంటున్నారు. ఐఓసికి చెందిన నిండు సిలెండర్‌ను ఓపెన్ చేసి సైదా బార్య స్టవ్ వెలిగించింది. ప్రమాదవశాత్తు రెగ్యూలెటర్ బిగించే ప్రదేశంలో కూడ గ్యాస్ లీకేజి అవ్వటంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో ఆందోళన చెందిన ఆమె బయటకు పరుగులు తీసింది. స్థానికులు గోనే పట్టలను తడిపి సిలెండర్‌పై వేయటంతో మంటలు అదుపులోకి వచ్చాయి. ఈ లోపు ఫైర్‌స్టేషన్ సిబ్బంది వచ్చి సివో2ను మంటలపై ప్రయోగించి ఇతర మంటలను కూడ అదుపులోకి తెచ్చారు. ఐఓసి సిలెండర్‌లోనే సమస్య ఉండటంతో మంటలు ఎగిసిపడి ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఫైర్ ఆఫీసర్ లక్ష్మయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ సిలెండర్‌లోని నల్ల వాషర్ సమస్య వలన ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని వివరించారు. ప్రమాదంలో ఫ్రీజ్, టివి, కరెంట్ బోర్డులు, కొంత సామాను తగలబడినాయి. మంటలను అదుపు చేసిన వారిలో ఫైర్ స్టేషన్ సిబ్బంది ఎ వెంకటేశ్వర్లు, విఎస్ ప్రసాద్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వ్యాపారి బ్రహ్మారెడ్డి మృతి

ప్రజాశక్తి- రెంటచింతల : ఈనెల 1వ తేదీ నుంచి వెళ్లిన ధాన్యం వ్యాపారి పేరం బ్రహ్మారెడ్డి (42) శుక్రవారం ఒంగోలులోనే రిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఎస్సై సిహెచ్. నాగార్జున తెలిపారు. మండలంలోని రెంటాల గ్రామానికి చెందిన పేరం బ్రహ్మారెడ్డి గత 17 సంవత్సరాల నుంచి ధాన్యము, మిర్చి కొనుగోలు చేస్తుంటారు. ఈ నెల ఒకటిన ధాన్యం కొనుగోలు చేసే నిమిత్తం కడప, నెల్లూరు ప్రాంతాలకు వెళ్లారు. అయితే నాలుగో తేదీ నుంచి సెల్ ఫోను స్విచ్ ఆఫ్ అవడంతో అతని భార్య సుజాత పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు దర్యాప్తులో అనారో గ్యంతో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చేరిన బ్రహ్మారెడ్డి శుక్రవారం రాత్రి మృతి చెందాడని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ప్రజాశక్తి- మాచర్ల : స్థానిక మండాది రోడ్ లోని శరీన్ కాలనీ సమీపంలో తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి సుమారు రూ.80 వేల విలువైన వస్తువులు, నగదు దోచుకెళ్లారు. మారోజు ఉమాదేవి శనివారం ఉదయం పట్టణంలోని రోప్‌వే కాలనీలో నివాసం ఉంటున్న కుమారుడు వద్దకు పిండి వంటలు చేసుకునేందుకు వెళ్ళింది. పిండి వంటలు చేసుకుని సాయంత్రానికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు తెరిచి ఉండటం దొంగతనం జరిగినట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీం సంఘటన స్థలాన్ని సందర్శించి వేలిముద్రలు సేకరించారు. పట్టణ ఎస్ఐ సంధ్యారాణి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రియల్ ఎస్టేట్, ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం

ప్రజాశక్తి - మంగళగిరి

రియల్ ఎస్టేట్, ఉద్యోగాల పేరుతో పలువురి వద్ద లక్షల్లో నగదు తీసుకొని మోస గించిన ఘరానా మోసగాడిని పట్టణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ సీఐ వినోద్ కుమార్, ఎస్ఐ హరిబాబుతో కలిసి కేసుకు సంబంధించిన వివ రాలను మీడియాకు తెలిపారు. గుంటూరు రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన చుక్కా

మీడియాతో మాట్లాడుతున్న సీఐ డి వినోద్ కుమార్

బాబు అలియాస్ లవ్ బాబు గత కొన్నేళ్ళుగా మంగళగిరిలో నివసిస్తూ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈక్రమంలో లగ్జరీ కార్లు అద్దెకు తీసుకుని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అమాయకులు కనబడితే వాళ్ళని నమ్మించి తమకు మంచి పలుకుబడి ఉందని ఉద్యోగాలకు ఇప్పిస్తామని లక్షల్లో డబ్బులు వసూలు చేసి ఆ డబ్బుతో విలాస వంతంగా జీవించేవారని తెలిపారు. ఈ క్రమంలో పొన్నూరుకు చెందిన వ్యక్తికి హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికారు. అంతేకాకుండా హైకోర్టులో స్టెనోగా పనిచేసే అరుణ్ అనే అతను చనిపోయాడని, అతని పేరు మీద రాజధానిలో రెండు ఎకరాలు భూమి నలుగురు హైకోర్టు న్యాయమూర్తుల కస్టడీలో ఉందని, రూ.50 లక్షలకు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయిస్తామని నమ్మబలికి మొత్తం రూ.59లక్షలు తీసుకున్నారు. డబ్బులు తీసుకుని రోజులు గడచినా భూమి రిజిస్ట్రేషన్ చేయించక పోవడంతో బాధితుడు రామ్మోహనరావు మోసపోయానని గ్రహించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఏ 1 నిందితుడు చుక్కా బాబును విజయవాడలో అరెస్ట్ చేసి మంగళగిరి కోర్టుకు హాజరుపర్చారు. జడ్జి 14 రోజులు రిమాండ్ విధించారని చెప్పారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక లాడ్జి సెంటర్‌లో అంబేద్కర విగ్రహం వద్ద శనివారం సాయంత్రం మౌన దీక్ష చేపట్టారు. హోంమంత్రి అమిత్‌షా తన వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలని కోరారు. ఏఐసిసి కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి గణేష్‌యాదవ్, పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చిలకా విజయకుమార్, మాజీ ఎమ్మెల్యేలు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ మస్తాన్ వలి దీక్షల్లో పాల్గొన్నారు. అంబెద్కర్ పాదాలకు వినతి పత్రం సమర్పిచారు. గణేష్‌యాదవ్ మాట్లాడుతూ మంత్రి వర్గంనుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలన్నారు. మంత్రి పదవికి, ఎంపికి రాజీనామా చేయాలన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలను టిడిపి, జనసేన, వైసిపి నాయకులు ఖండించకపోవడం దారుణం అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి తమకు అనుకూలమైన విధానాలను తీసుకురావడానికి బిజెపి చేస్తున్న పన్నాగాలపై రాష్ట్రంలోని మూడు పార్టీలు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమం చేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పాల్ విజయ్ కుమార్,మదన్ మోహన్ రెడ్డి,బిళ్ళా సునిల్,తోడేటి సందీప్,డాక్టర్ రాచకొండ జాన్ బాబు, మంగళ గిరి ఇంచార్జి షైక్ సలీమ్, డాక్టర్ చెందు సాంబశివ రావు,గాదె నాగేశ్వరరావు, శ్రీపతి సతీష్,యాన్నం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు జిల్లా, తాడేపల్లి పట్టణ పరిధిలోని ముగ్గు రోడ్డుకు చెందిన షేక్ శరిపున్నిసా, భర్త సులేమాన్ భాష, నా యొక్క పాస్‌పోర్టు పోయినది. ఇటీవల మంగళగిరి నుండి తాడేపల్లిలోని ముగ్గు రోడ్డు తన ఇంటికి ఆటోలో వస్తుండగా, మార్గమధ్యలో నా పాస్‌పోర్టు నెం. **Y8207308** పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల 7995189001 అనే నెంబరుకు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాను.

ఇట్లు
షేక్. శరీపున్నిసా.
ముగ్గురోడ్డు, తాడేపల్లి పట్టణం,

Notice
IN THE COURT OF THE PRL DIST JUDGE:: GUNTUR
(Appellate authority under the A.P (Andhra area) Tenancy Act 1956)
A.T.A. No.1/2023

Between:
Vanga Ravi Sankara Reddy......Appellant
And
Karasani Vijaya Lakshmi& Others
..... Respondents

To,
R-2: Desiraju Gayathri Devi,W/o.Late Sesha Giri Rao,R/o.Suneetha Nilayam,4/1 Kavarithota. Guntur (City,Md.&Dt)

పై నెంబరు అప్పీలు కేసులో 2వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.28-01-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:28-01-2025

పాలడుగు వెంకటేశ్వర్లు,
పాలడుగు మైథిలి,
అప్పీలెంటు తరపు అడ్వకేట్స్,
12/2 అరండల్ పేట, గుంటూరు.

CHENNUPATI INDO-AMERICAN SCHOOL OF PHARMACY
(Affiliated to Acharya Nagarjuna University, Approved by PCI)
Jonnalagadda, Narasaraopet-522 601 Palnadu Dist.,
Ph 8977023025,8977023026,8977023027

ADMISSION NOTIFICATION FOR CATAGORY-B & SPOT ADMISSIONS
For 1st B.PHARM & 1st PHARM.D 2024-25

Applications are invited from eligible candidates for the academic year 2024-25 under CAT-B & SPOT admissions into the 1st B.Pharm & 1st Pharm.D course.

Sl.No	Courses Offered	No of SPOT admissions	No of CAT-B admissions
1	B.Pharm	08	30
2	Pharm.D	04	9

Eligible candidates can submit their relevant certificates along with prescribed tuition fee in college office in person between 10 a.m to 4 p.m. on any working day on or before 14/01/2025, with fine. Selection of candidates will be made as per the guidelines of Convener, APEAPCET-2024.

Chennupati Satyanarayana
Secretary and Correspondent

కారులు, బస్సులతో కిక్కిరిసిన మాచర్ల మెయిన్ రోడ్డు

పండగ ప్రయాణాలు.. కారుల బారులు..

ప్రజాశక్తి- మాచర్ల

సంక్రాంతి సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లేవారితో పట్టణంలోని ప్రధాన రహరిపై శనివారం భారీగా ట్రాఫిక్ నెలకొంది. హైద్రాబాద్ నుండి గుంటూరు, ప్రకాశం జిల్లాలకు వెళ్లేవారు సాగర్ రోడ్డు మార్గం మీదుగా రావటంతో మాచర్ల పట్టణంలో కార్లు, బస్సులతో కిక్కిరిసింది. హైదారాబద్ వయా దాచేపల్లి రహదారిలో భారీగా ట్రాఫిక్ జామై, టోల్ గేట్లతో, ప్రయాణానికి గంటల సమయం పడుతుండటంతో గుంటూరు, ప్రకాశం జిల్లా వాసులు సాగర్ రోడ్డు మీదుగా మాచర్ల గుండా వెళుతున్నారు. దాంతో మాచర్ల ప్రధాన రహదారిపై ఒకదాని వెనుక ఒకటి వరస వాహనాలతో కిక్కిరిసిపోగా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

33 కెవి విద్యుత్‌లైన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఈపూరు : వినుకొండ నుండి కొచ్చర్ల ఫీడర్‌కు విద్యుత్ సరఫరా కోసం రూ.1.30 కోట్లతో నిర్మించిన 33 కెవి విద్యుత్ లైన్‌ను నరసరావుపేట ఈఈ సిహెచ్.రాంబొట్లు శనివారం ప్రారంభించారు. గతంలో వెల్లటూరు నుండి ఊడిజర్ల, కొచ్చర్ల విద్యుత్ ఉప కేంద్రాలకు 33 కెవి విద్యుత్ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేది. దీని ద్వారా ప్రకృతి వైపరీత్యాల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి మండల ప్రజలు ఇబ్బంది పడేవారు. ఈ నేపథ్యంలో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం వినుకొండ నుండి కొచ్చర్ల ఫీడర్‌కు నేరుగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్కో ఎడిఇ సుబ్బారెడ్డి, వినుకొండ ఎడిఇ శ్రీనివాసరావు, నరసరావుపేట రూరల్ ఎడిఇ బి.వెంకటేశ్వర్‌రెడ్డి, విద్యుత్ శాఖ మండల ఎఇ ఎస్.గాంధీబాబు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సంక్రాంతి సందర్భంగా గాలిపటాలు ఎగురవేసేవారు అప్రమత్తంగా ఉండాలని ఈఈ రాంబొట్లు సూచించారు. విద్యుత్ లైన్లు ఉన్న ప్రదేశంలో కాకుండా విద్యుత్తు లైన్లు లేని ప్రదేశంలో గాలిపటాలు ఎగుర వేసుకోవాలని, ప్రమాదాలు వాటిల్లకుండా జాగ్రత్త పడాలని ఆయన కోరారు.

అనారోగ్య బాధిత బాలునికి ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నరసరావుపేట పట్టణం బరంపేటకు చెందిన 15 ఏళ్ల సయ్యద్ జాన్ షాహిద్‌కు ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి రూ.10,650 ఆర్థిక సాయం అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు శనివారం తెలిపారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న జాన్ షాహిద్ కుటుంబం వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మీరావలి స్పందించినట్లు చెప్పారు. జాన్ షాహిద్ ఆరోగ్యం మెరుగుపడే వరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్ పేర్కొన్నారు. మరింతమంది దాతలు ముందుకు రావాలని కోరారు.

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే లక్ష్మణరావును గెలిపించాలి

ఆత్మీయ సమావేశంలో ప్రజాసంఘాల పిలుపు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సమావేశంలో మాట్లాడుతున్న రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు

పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ , కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ కాసిం అధ్యక్షత వహించి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, రైతు, కార్మిక, కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి కెఎస్.లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సంఘాలన్నీ ఈ బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ముఖ్యఅతిథిగా హాజరైన యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ శాసనమండలిలో ఇప్పటివరకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా గెలిచిన వారు ఈ 18 ఏళ్లలో ఒక్క అవినీతికి కూడా పాల్పడకుండా నిజాయితీగా పనిచేశారని చెప్పారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగం విలువలకు కట్టుబడి శాసనమండలలో మాట్లాడుతున్నారని, పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఎన్నికల్లో ఓటర్లు స్వచ్ఛందంగా పాల్గొని నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కెఎస్‌లక్ష్మణరావు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో రైతులు కల్తీ విత్తనాలతో నష్టపోయినప్పుడు వారికి అండగా ఉండి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషిచేశారని, ఎక్కువ విస్తీర్ణాన్ని సాగు చేస్తున్న కౌలురైతులకు అండగా ఉండి వారికి పంటరుణాల కోసం అనేక వేదికపై మాట్లాడారని గుర్తు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె.సాయికుమార్, సిఐటియు పిడుగురాళ్ల మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మణరావు పట్టభద్రుల నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నా విద్యార్థి, అంగన్వాడి, ఆశ, ఎఎన్ఎం, విఆర్ఎ, తదితర చిరుద్యోగుల సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై పోరాడి, సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు షేక్ జమాల్, మండల అధ్యక్షులు గోస్ ప్రసాద్, కొత్త రామకృష్ణ, సాయిబాబు, ప్రశాంత రాజు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రోహిత్, నాయకులు యాసిన్, అజయ్, అంగన్వాడి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అమరవీరుల చిత్రపటాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక రైల్వే స్టేషన్ రోడ్‌లోని తెలంగాణ, శ్రీకాకుళ సాయుధ పోరాటాల్లో మరణించిన ఉన్న బిక్కి రాములు, గాజుల ఖాజామీయ, కమతం బాలవజ్రం, పమ్మి యోగి సుబ్బారెడ్డి స్థూపం వద్ద వారి చిత్రపటాలను వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొప్పూడి అంజమ్మ, భవాని, శోభ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఎం జిల్లా నాయకులు కె.హనుమంతరెడ్డి, ప్రముఖ న్యాయవాది లూకా, విద్యావంతుల వేదిక నాయకులు సిహెచ్‌ఎల్ఎన్ మూర్తి, జాషువా సమాఖ్య నాయకులు ఆర్.ప్రసన్నకుమార్, పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, పికెఎస్ పోతురాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషలిస్టు సాధన కోసం ప్రాణాలను త్రుణప్రాయంగా అర్పించిన అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించడం అంటే దోపిడి, పీడన, అణచివేతలు లేని ఉన్నతమైన సమాజం కోసం కృషి చేయడమేనని చెప్పారు. దండకారణ్యాన్ని రక్తసిక్తం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధమనకాండలను అందరూ ఖండించాలన్నారు. ఊపా కేసులు ఎత్తివేయాలని, ఎన్ఐఎను రద్దు చేయాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఆరేపల్లి ముప్పాళ్లలో 15న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-ఈపూరు : శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్లలో సంక్రాంతి సందర్భంగా 15న 20వ రాష్ట్రస్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు టిడిపి పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు శనివారం తెలిపారు. చుక్కల ముగ్గు,గీతల ముగ్గు, చుక్కల ముగ్గు (లోకల్) విభాగాల్లో పోటీలు, విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

సంక్రాంతి పోటీలు.. విద్యార్థులకు బహుమతులు..

ప్రజాశక్తి - యడ్లపాడు

సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రమైన యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. స్థానిక నూతలపాటి వారి బజారులో సీనియర్స్ విభాగంలో బాలబాలికలకు మ్యూజికల్ చైర్స్, రన్నింగ్, కుండకొట్టుడు, ముగ్గుల పోటీలు నిర్వహించగా 90 మంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపారు. జడ్జీలుగా భవాని, శిరీష వ్యవహరించారు. విజేతలకు టీచర్ కోటేశ్వరరావు, ప్రజానాట్య మండలి ప్రల్నాడు జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, సినీ నటులు ముత్తవరపు పద్మారావు బహుమతులను ప్రదానం చేశారు. పోటీలను ఆకాష్, తరుణ్, మోహన్‌రెడ్డి, భరత్, తేజ, హేమంత్, రోహిత్, నాని పర్యవేక్షించారు. నూతలపాటి కాళిదాసు, భార్గవి, వెంకటరత్నం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక సిద్ధార్థ నగర్‌లోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బొమ్మల కొలువు, హరిదాసు వేషధారణ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం ఇదని, రైతు కుటుంబాలు సంతోషంగా తమ ఇళ్ల ముందు రంగవల్లులు వేసుకుని పండుగ చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుత రోజుల్లో ఈ సంప్రదాయాలు ఎక్కువగా పాటించకపోయినా కనుమరుగు మాత్రం కాలేదన్నారు. ఇప్పటికీ కొన్ని పల్లె ప్రాంతాల్లో హరిహర దాసులు ఇంటింటికీ తిరుగుతూ హరికథలు పాడుతూ ఉంటారన్నారు. జానపదులకు ఈ పండుగ చాలా ముఖ్యమైందని, గంగిరెద్దుల ఆట పట్టణ ప్రాంతాలలోనూ కనబడుతూనే ఉందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

పట్టణంలోని పిడబ్ల్యూడీ కాలనీ వాణీ విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. హెచ్‌ఎం కెవి రమణ, డైరెక్టర్ అంజనీకుమారీ మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజెప్పడానికి ప్రతిఏటా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు హరిదాసు, సంప్రదాయ దుస్తుల్లో అలరించారు. చిన్నారులుకు భోగి పళ్ళు పోశారు. భోగిమంటలు వేసి, బొమ్మల కొలువు తీర్చారు. పొంగళ్లు వండి, గాలిపటాలు ఎగురవేసి, కోలాటం, నృత్యాలతో అలరించారు. ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి
5
గుంటూరు
ఆదివారం 12 జనవరి 2025

సర్దుబా(పో)టు సరికాదు

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు తగులబెట్టండి : సిపిఎం

ప్రజాశక్తి - పెదనందిపాడు

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు తగులబెట్టాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం పెదనందిపాడు లోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి, నేడు 16 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపిందని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువులైన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగాయని, ప్రజలు ఉపాధి లేక దిక్కుతోచని పరిస్థితులో ఉన్న సమయంలో విద్యుత్ చార్జీలు పెంచడం ఆమోదయోగ్యం కాదన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేయడం సరికాదన్నారు. గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగించేందుకు వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు ఛానల్ విషయంలో ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని ఆచరణలో నిలబెట్టుకోలేదన్నారు. గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగిస్తే 50 గ్రామాలకు తాగునీరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు, పర్చూరు మండలాల లోని 60 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని అన్నారు. నల్లమడ వాగు ఆధునీకరణ కు నిధులు విడుదల చేసి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. వర్షాకాలంలో నల్లమడ వాగుకు గండ్లు పడి వాగు నీరు పంట పొలాలను ముంచి వేస్తున్నాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఎంతో కాలంగా రైతాంగం అనేక రూపాలలో పోరాటం చేస్తూనే ఉందని, ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకు వెళుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ మండలం లో అన్ని గ్రామాలలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని, మురుగు కాల్వల్లో పూడిక తీయాలని కోరారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నారు. పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలలో సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు. అర్హులైన అందరికీ ఇళ్ళ స్థలాలు, సామాజిక పించన్లు మంజూరు చేయాలని కోరారు. తనిఖీల పేరుతో పించన్లు తొలగించరాదని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద రూ.20 వేలు వెంటనే అందించి ఆదుకోవాలని అన్నారు. సమావేశంలో కొత్త వెంకట శివరావు, జంపని రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు, ముద్దన వెంకటేశ్వర్లు, ఫణిదపు భువనేశ్వరి, మర్రి లక్ష్మి, షేక్ షమ్మి, కొరివి విజయలక్ష్మి, కాపు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

పెదనందిపాడు సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

గెలుపొందిన వారికి బహుమతి అందజేస్తున్న ఎన్ భావన్నారాయణ

రైతుసంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి - కొల్లిపర

బాలలకు, యువతకు చదువుతోపాటు ఆట, పాటలు కూడా ఎంతో అవసరమని సిఐటియు జిల్లా నాయకులు ఎన్ భావన్నారాయణ తెలిపారు. శనివారం కొల్లిపర మండలం తూములూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు, యువతీయువకులకు సంక్రాంతి ఆటలపోటీలు నిర్వహించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కేదార్‌నాథ్ అధ్యక్షతన జరిగిన సభలో భావన్నారాయణ మాట్లాడారు. మానసిక వికాసం, సోదర భావం పెంపొందేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులు మంచి క్రీడాకారులుగా తయారు కావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొలక శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ ఈ తరం యువత చెడు అలవాటులతో నిర్వీర్యం అవుతుందని, దానినుండి బయటపడటానికి క్రీడలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు స్కిప్పింగ్ తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు స్వర్ణలత, ఉపాధ్యాయులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

సిసి రోడ్లకు మంత్రి మనోహర్ శంకుస్థాపన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత రూరల్ ప్రాంతాలైన నందివెలుగు, కొలకలూరు గ్రామాల్లో పర్యటించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన సిసి రోడ్లు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అంగలకుదురు గ్రామానికి చెందిన పెంట్యాల వెంకటేశ్వరరావు కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును పార్టీ తరపున అందచేశారు. వెంకటేశ్వర కుటుంబ సభ్యులకు జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. స్థానిక రామలింగేశ్వరపేటలో జరిగిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఓబన్న వీరోచిత పోరాటం వెలకట్టలేనిది

జిఎంసిలో నివాళులర్పించిన కమిషనర్, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-గుంటూరు

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం వెలకట్టలేనిదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం జిఎంసి నగరాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఓబన్న జయంతిసందర్భంగా ఆయన చిత్ర పటానికి కమిషనర్ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన స్వాతంత్ర్య పోరాటంలో ఆయన సైన్యాధ్యక్షునిగా ఓబన్న వీరోచిత పోరాటం చేశారన్నారు. అటువంటి పోరాట యోధుని జయంతినిరాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో నల్లమల అడవుల్లో జరిగిన కుంఫనీ వ్యతిరేక పోరాటంలో సైన్యాధ్యక్షునిగా ముందుండి సైన్యాన్ని నడిపిన ఓబన్న పోరాట చరిత్ర నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ అమత, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, బయాలజిస్ట్ మధుసూదన్, అధికారులు పాల్గొన్నారు.

ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కమిషనర్ తదితరులు

రేపటి గ్రీవెన్స్ రద్దు

ప్రజాశక్తి-గుంటూరు

భోగి పండుగ సందర్భంగా జనవరి 13వ తేది (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు అయ్యిందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

శ్రీనిధిని అభినందిస్తున్న స్కూల్ చైర్మన్, తదితరులు

ఘనంగా నవీన స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డు, నగరాలులోని నవీన స్కూల్ 45వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. మార్చి 2024 పదవ తరగతి ఫలితాల్లో 500 పైగా మార్కులు తెచ్చుకున్న 102 మంది విద్యార్థులకు సిల్వర్ మెడల్స్ బహుకరించారు. అలాగే 596 మార్కులతో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని యం.శ్రీనిధిని పాఠశాల చైర్మన్ చిన్నపరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చిన్నపరెడ్డి మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు మంచి విద్యను అందించి, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ వై.చిన్నమ్మ, డైరెక్టర్లు వై.నవీన్‌రెడ్డి, వై.మాధవి, వై.ఆనందరెడ్డి, వై.సునీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేషనల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి టిప్పర్ల బజార్లోని నేషనల్ వోకేషనల్ జూనియర్ కళాశాల లో శనివారం సాయంత్రం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ గొడవర్తి కోటేశ్వరావు అధ్యక్షత సభలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య మాట్లాడుతూ ఈనాటి విద్యార్థులందరూ రేపటి పౌరులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. టిడిపి గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరు మైనర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర విద్య మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ బాబు విద్యకు, ఆటలకు ఎంతో ప్రాముఖ్యతను ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల జయసత్య, వేమూరి మైనర్ బాబులను అధ్యాపకులు, విద్యార్థులు, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలలో కళాశాల కరస్పాండెంట్ కాకుమాను సౌజన్య ప్రేమ, బేతపూడి మల్లేశ్వరరావు, మౌనిక కృష్ణవేణి అంజలి విజయకుమార్ శ్యామల కీర్తి సాహితి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాడెట్ల 'ఎ' సర్టిఫికెట్ ప్రాక్టికల్స్ పరీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

భారత సాయుధ దళాల యువ విభాగం, సైన్యం, నేవీ, ఎయిర్ ఫోర్స్‌తో కూడిన ట్రై-సర్వీసెస్ ఆర్గనైజేషన్‌గా స్వచ్ఛందంగా విద్యార్థులకు చిన్న ఆయుధాలు, డ్రిల్‌లో ప్రాథమిక సైనిక శిక్షణ అందిస్తూ సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను నెరవేర్చే విధంగా నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కృషి చేస్తుందని 25 ఆంధ్ర బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కలనల్ దీపక్ కుమార్ శర్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్లో గుంటూరు గ్రూప్ ఎన్.సి.సి.లో శిక్షణ పొందిన విద్యార్థులకు సంబంధించిన ఎ సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్ష శనివారం నిర్వహించారు. ఈపరీక్షకు గుంటూరు గ్రూప్ నుండి మొత్తం 30 పాఠశాలలకు చెందిన విద్యార్థులు కలిపి 800 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రాత పరీక్ష అనంతరం డ్రిల్ కు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దీపక్ కుమార్ శర్మ పాల్గొని పరీక్షలను పర్యవేక్షించారు. అనతరం అయన మీడియాతో మాట్లాడుతూ 1948లో దేశంలో ఎన్‌సిసి ఏర్పడిందని, ఆర్మీలో సిబ్బంది కొరతను తీర్చే లక్ష్యంతో ఇండియన్ డిఫెన్స్ యాక్ట్ 1917 కింద దీనిని రూపొందించినట్లు చెప్పారు. ముఖ్యంగా దేశంలోని పాఠశాల స్థాయి నుండి కళాశాలలో చదివే వివిధ రకాల విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 25 ఆంధ్రబెటాలియన్ సుబేదార్ మేజర్ విజయ్‌మోహితి, 25 ఆంధ్ర బెటాలియన్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాడెట్స్‌తో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న అధికారులు

కొనకళ్ల, నూకసానికి కేసన అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మాజీ ఎంపి, మాజీ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు, ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసి ప్రకాశం జిల్లా మాజీ జెడ్పీ ఉపాధ్యక్షులు, టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీకి ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వారిని కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసుకొని ప్రజారవాణా సంస్థగా మార్చిన సందర్భంగా, ప్రజలకు ఇంకా మేలైన ప్రయాణ సదుపాయాల్ని కల్పించాలని, సరకు రవాణాలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి నారాయణరావు అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. అలాగే నూకసాని బాలాజీ నేతృత్వంలో టూరిజం కార్పొరేషన్, రాష్ట్రంలోని యాత్రా స్థలాలన్నింటినీ ఆకర్షణీయంగా తీర్చి దిద్దుతారని, దేశ-విదేశాల సందర్శకుల మన్ననలు పొందేలా సంస్థను మరింత లాభసాటిగా నడిపించాలని కేసన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్టీసి, టూరిజం కార్పొరేషన్లను బిసిలకు కేటాయించినందుకు చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.

కొనకళ్ళ, నూకసానికి అభినందనలు తెలియజేస్తున్న కేసన శంకరరావు

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మానవత్వం చాటు కున్నారు. శనివారం తాడికొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని అనంతరం విజయవాడ వెళు తుండగా ఉండవల్లి పోర్ట్ యార్డ్ దగ్గర ట్రక్ ఆటో బోల్తా పడి మహిళలకు గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే గమనించి కారు దిగి గాయపడిన వారి వద్దకు వెళ్లారు. వారికి ధైర్యం చెప్పారు. వైద్యం కోసం వారిని హాస్పిటల్‌కు తరలించారు.

గాయపడ్డ మహిళలను హాస్పిటల్ కు తరలిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

వడ్డే ఓబన్న జీవితం.. స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి- మాచర్ల :
వడ్డే ఓబన్న జీవితం.. స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. శనివారం పట్టణంలోని కొత్తహాలు సెంటర్లో ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, చిత్రపటానికి పూలమాలలు వేసిఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పోలూరి నరసింహారావు, టిడిపి నియోజకవర్గ నాయకులు ఎనుముల కేశవరెడ్డి మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బత్తుల ఏడుకొండలు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, కొమెరా అనంతరాములు, పిచ్చయ్య మాస్టార్, మంజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో ఓబన్న జయంతి

అచ్చంపేట : అచ్చంపేటలోని రాజీవ్ నగర్ కాలనీ సెంటర్లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర యువత సంపంగుల రాంబాబు, కొమర వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద శీను, సాతర్ల శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు చల్ల అనుప కళ, బీసీ సెల్ నాయకులు నల్ల మేకల వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు.

విశిష్ట వ్యక్తిత్వం.. వడ్డే ఓబన్న సొంతం

వినుకొండ: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విశిష్ట వ్యక్తిత్వం గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు వక్తలు తెలిపారు. వినుకొండ నరసరావుపేట రోడ్డులో ఉన్న ఓబన్న విగ్రహం వద్ద విగ్రహ కమిటీ ఛైర్మన్ పల్లపు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు,వాడియారాజుల సంఘ సభ్యులు నివాళులర్పించారు. సౌదాగర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఓబన్న చిత్రపటం వద్ద నివాళి

రేనాడి వీరుడు ఓబన్న

సత్తెనపల్లి: రేనాటి వీరుడు, తొలినాటి స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వడ్డెర షార్ప్ థింకింగ్ అసోసియేషన్ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటస్వామి, మున్సిపల్ మేనేజర్ సాంబశివరావు, పల్నాడు జిల్లా వడ్డెర వెల్ఫేర్ బోర్డు మాజీ డైరెక్టర్ కొమెర వీరాంజనేయులు, గోగులపాడు సర్పంచ్ గుంజి విజయకుమార్ తదితరులు ప్రసంగించారు.

ఓబన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, సామాజిక వర్గ పెద్దలు

ఓబన్న జయంతి సందర్భంగా కేక్ కోస్తున్న సంఘ నాయకులు

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సంక్రాంతి పండగ నేపథ్యం సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో ఎక్కడైనా కోడి పందాలు, పేకాట, బెట్టింగులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని రొంపి చర్ల ఎస్ఐ డి.అశోక్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా ఎస్.పి కె.శ్రీనివాసరావు, డి.ఎస్.పి కె.నాగేశ్వరరావు, రూరల్ సిఐ పి.రామకష్ణ ఆదేశాల మేరకు రొంపిచర్ల మండల పరిధిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు వివరించారు. కోడి పందాల నిర్వహణతో పాటు కోడి కత్తుల తయారీ, పుంజులకు కత్తులు కట్టడం వంటివి చట్టవ్యతిరేక కార్యాకలాపాలని.. అటువంటి వాటికి పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో ఇదే తరహా నేరాలకు పాల్పడి, అరెస్టయిన వ్యక్తులను స్టేషన్ కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యాకలాపాలు చేపట్టకుండా ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగ జరుపుకొనేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.



విద్యార్థులకు 'కాట్వా' చేయూత

ప్రజాశక్తి - వినుకొండ
పేద కాపు సామాజికవర్గ విద్యార్థులకు అండగా నిలిచి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కాట్వా) కృషి చేస్తూ, ఆర్థిక సహాయం అందజేస్తోందని కాట్వా వ్యవస్థాపకులు కె.నారాయణరావు తెలిపారు. వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డు వై కన్వర్షన్‌లో ఆంధ్ర ప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద కాపు విద్యార్థులకు శనివారం ఉపకార వేతనాలు అందజేశారు. వినుకొండ నియోజకవర్గంలోని పదో తరగతి నుంచి ఇంటర్, నీట్, ఐఐటిలో సీట్లు సంపాదించిన సుమారు 100 మంది విద్యార్థులకు రూ.5 లక్షలను అందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు రూ.1.50 లక్షలు అందించారన్నారు. కాపు విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పేరూరి ఫణీంద్ర, కాట్వా రాష్ట్ర అధ్యక్షులు జానకేదారరావు, ఉపాధ్యక్షులు చెన్నకేశవుల రమేష్, పల్నాడు జిల్లా అధ్యక్షులు రావిశెట్టి గోవింద రాజులు, కార్యదర్శి ఏడుకొండలు, వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు ఆర్.జె.రమేష్, కార్యదర్శి ఘనప వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్
మండల పరిధిలోని జమ్మలమడక, కొప్పునూరు ప్రభుత్వ పాఠశాలల్లో 80 మంది 10వ తరగతి విద్యార్థులకు శ్రీ తులసి ఎడ్యుకేషనల్ గైడన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటిరియల్‌ను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కర్పూరపు మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. రాబోయే 10వ తరగతి పరీక్షల్లో మండల పరిధిలో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురికి సంస్థ తరపున నగదు పురస్కారం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఐవీ నాగమణి, కాకర్ల రామమోహన్‌రావు, ఎస్‌టియు నాయకులు జె.గంగాధర్‌బాబు, తాటి రాజశేఖర్, షేక్ అబ్దుల్ జబ్బార్, మారుతీరావు, సిలార్ ఆహమ్మద్, ఉపాధ్యాయులు వై.నరసింహారావు, ఆచారి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - యడ్లపాడు
రైతుల తొలి పండగ సంక్రాంతి అని, అటువంటి పండగ వేళ అన్నదాతల లోగిళ్లు కళకళలాడాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామంలో రూ.2.30లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతు సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందని చెప్పారు. గోకులం షెడ్లను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ ఆలోచనలు సఫలీకృతం అవుతాయన్నారు. కార్యక్రమంలో అధికారులు,

గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ప్రత్తిపాటి, ఇతర నేతలు, అధికారులు

కూటమి నాయకులు పాల్గొన్నారు.

తమండాదిలో గోకులం షెడ్డు ప్రారంభం

వెల్దుర్తి : మండలంలోని మండాది గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గోకులం షెడ్డును శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి పార్టీ నాయకులు కుర్రి శివారెడ్డి, గుజ్జుల పాపిరెడ్డి మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధి లక్ష్యంగా మండలంలో 25 గోకులం షెడ్డులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మరో 40 షెడ్డులకు అనుమతులను జారీ చేసిందని చెప్పారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాదరావు, ఏపీడీ కొరిట మల్లికార్జునరావు, ఏపీఓ రేఖ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ నాయకుని మృతికి నివాళి

ప్రజాశక్తి-ఈపూరు
ఈపూరు మండల మాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు బక్కా బాబురావు మాదిగ (52) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు సందర్శించి, నివాళులర్పించారు. బక్కా బాబురావు ఎమ్మార్పీఎస్ లో చురుకైన పాత్ర పోషించారు. పార్టీ బలోపేతం కోసం పనిచేశారు. ఈ సందర్భంగా బాబూరావు సేవలను పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. నివాళు లర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్యాంసన్ మాదిగ, జోసెఫ్ మాదిగ, కన్నయ్య మాదిగ, స్వర్ణ ముసలయ్య మాదిగ, వలేటి ఎల్లయ్య, వేల్పుల పేరయ్య మాదిగ ఉన్నారు.

మినీ గోకులాలతో పశుపోషకులకు ఆర్థిక భరోసా

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - కొల్లిపర

మినీ గోకులాలు పశుపోషకులకు ఎంతో ఉపయుక్తమని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్డును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మినీ గోకులం షెడ్లు పశుపోషకులకు ఆర్థిక భరోసాతో పాటు ఉపాధి కల్పిస్తున్నాయన్నారు. పల్లె పండగలో భాగంగా జిల్లాలో 170 సీసీ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా.. అవి 60 శాతం పూర్తయ్యాయని చెప్పారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో భాగంగా మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి రైతులు 10 శాతం నిధులు ఏర్పాటు చేసుకుంటే.. ప్రభుత్వం 90 శాతం రాయితీ అందిస్తుందని తెలిపారు. ఈ పథకం పశువులు , గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకానికి కావాల్సిన షెడ్ల నిర్మాణానికి వర్తిస్తుందని తెలిపారు. అనంతరం అత్తోట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి చిన్నారులకు భోగి పండ్లు పోసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



గోకులం షెడ్డను ప్రారంభిస్తున్న మంత్రి, కలెక్టర్

మినీ గోకులం షెడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-చేబ్రోలు

పల్లె పండగ వారోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేజండ్ల, సుద్దపల్లి, శేకూరు గ్రామాల్లో కూటమి ప్రభుత్వ సహకారంతో పాడి రైతులకు నిర్మించిన నూతన మినీ గోకులం షెడ్లను శనివారం ప్రారంభించారు. మండలంలో మొత్తం 28 మంది లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లులను నిర్మాణం చేసి ప్రారంభించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.లలిత తెలిపారు. ఈ పథకం ద్వారా పాడి రైతులు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, జనసేన నాయకులు చందు శ్రీరాములు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

తుదిపోరుకు చేరుకున్న తాడేపల్లి సూపర్ లీగ్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

జనసేన, టీడీపీ నాయకులు జొన్న రాజేష్, గాదె వినయ్ ఆధ్వర్యంలో ఉండవల్లి దేవుడు మాన్యం మైదానంలో జరుగుతున్న తాడేపల్లి సూపర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు తుదిదశకు చేరుకున్నాయి. నరసింహ సీసీ, ఫ్యాక్టరీ సీసీ, కెపిఎల్ వారియర్స్, తేజ 11 జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఆదివారం ఉదయం సెమీ ఫైనల్స్ నిర్వహించి, సాయంత్రం ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని చెప్పారు.

పండగలో జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-చేబ్రోలు

సంక్రాంతి సంబరాలు పేరిట జూదం, మూగజీవాలను హింసించి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ కె.శ్రీనివాస్‌శర్మ, ఎస్సై డి.వెంకటకృష్ణ హెచ్చరించారు. కోడిపందాలు, ఇతర జీవులను వినోదం కోసం హింసించే వారిపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్సై స్పష్టం చేశారు. డబ్బులు పెట్టి జూదాలు ఆడి పండగ పూట ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. పండగ మూడు రోజులు మండలంలోని ప్రజలందరూ కుటుంబాలతో సంతోషంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

పండగలో పందాలు, బెట్టింగులు నిషేధం

తుళ్లూరు : సంక్రాంతి పండగను పురస్కరించుకుని బెట్టింగులు, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ సుజాత శనివారం ఒక ప్రకటన లో హెచ్చరించారు. వీటిపై నిఘా ఉంచుతున్నామని పేర్కొన్నారు.

ఐదురోజులపాటు గ్రామాల్లో నిఘా

పెదనందిపాడు: సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందాలు, ఎడ్ల పందాలు, మట్కా, జూదం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెదనందిపాడు తహశీల్దార్ పి.శంకర్‌బాబు స్పష్టం చేశారు. ఆదివారం నుంచి ఐదు రోజులు పాటు గ్రామాల్లో పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు.

బాలికలను రక్షిద్దాం.. చదివిద్దాం

ప్రజాశక్తి-పెదనందిపాడు

మండల కేంద్రం ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలను రక్షిద్దాం - బాలికలను చదివిద్దాం అంటూ జానపద కళాకారులు హరికథా రూపంలో ఆలపించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో భోగి వేడుకలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక 27వ వార్డు పాండురంగపేట అంగన్వాడీ కేంద్రంలో శనివారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ ప్రీ స్కూల్ చిన్నారులకు భోగి పండ్లు వేసి ఆశీర్వదించారు.

బాలమేళా ఆటల పోటీలు

ప్రజాశక్తి - తాడికొండ

దామరపల్లి గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో బాలమేళా ఆటల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాఫ్ జిల్లా కో- ఆర్డినేటర్ వెంకట్ మాట్లాడుతూ బాలల్లో ఉన్న ఒత్తిడి అధిగమించి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి ఆటలు దోహదపడతాయని చెప్పారు. పోటీల్లో విజేతలకు సర్పంచ్ ఎన్.సరస్వతి బహుమతులు అందజేశారు.

పీహెచ్‌ఎన్‌గా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో హెల్త్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న వెలగపూడి జయలక్ష్మికి ఉద్యోగోన్నతి లభించింది. పీహెచ్ఎన్‌గా నెల్లూరు జిల్లా మనుబోలు పీహెచ్‌సీకి ఆమెను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

రేనాటి వీరుడు ఓబన్న

ప్రజాశక్తి-పెదనందిపాడు

తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు, రేనాటి వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు గేరా మోహన్‌రావు అన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా శాఖా గ్రంథాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న తెగువను పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిని, సొసైటీ మాజీ డైరెక్టర్ అన్నలదాసు విజేంద్రరావు, మల్లిక, బుజ్జి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో..

మంగళగిరి : స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వలస పాలకుల ఆగడాలకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన రేనాటి వీరుడు ఓబన్న అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. ఓబన్న జయంతిని స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.మహేష్, ఉద్యోగ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత నాగరాజు, జి.రవి, శ్రీనివాసులు, సాంబశివరావు, దానా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓబన్నచిత్రపటం వద్ద నివాళులు..

ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు మేలు

ప్రజాశక్తి-తెనాలి

రైతులే దేశానికి వెన్నెముక అని.. వీరంతా ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించగలరని సుభాష్ పాలేకర్ కృషి విధాన సాధకులు విజయరాం అన్నారు. కాజీపేటలో శనివారం శ్రీ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. వ్యవసాయ రంగంలో సంతరించుకున్న ఆధునిక పోకడలు అభిలషణీయమైనప్పటికీ ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదన్నారు. అధిక దిగుబడి కోసం పోటీపడి రసాయన ఎరువులను అధిక మోతాదులో వాడుతూ ఆహారాన్ని విషతుల్యం చేస్తున్నారని, అదే సమయంలో భూమి నిస్సారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల ద్వారా ఆహార ఉత్పత్తులు చేయగలిగితే భూసారాన్ని కాపాడడంతోపాటు ప్రజారోగ్యం కూడా శ్రేయస్కరంగా ఉంటుందన్నారు. తెలంగాణకు చెందిన జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎడ్ల శ్రీలత అధ్యక్షతన జరిగిన సదస్సులో రైతుల సందేహాలను వారు నివృత్తి చేశారు.



మాట్లాడుతున్న విజయరాం

'చేనేత'లకు రాజకీయ ప్రాధాన్యం అవసరం

ప్రజాశక్తి-మంగళగిరి

చేనేతలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్ అన్నారు. ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళగిరి పట్టణంలోని ఆర్ఆర్ కన్వెన్షన్‌లో శనివారం చేనేత నాయకులు సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేనేతలు రాజకీయపరంగా మరింతగా ఎదగాలని, అన్ని పార్టీలూ తగు ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చేనేతల గౌరవం క్షీణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన నాయకులు గంజి చిరంజీవి, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి సమతం రమణ మహేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఎనిమాల శివరాం ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, లేపాక్షి మాజీ కార్పొరేషన్ చైర్మన్ బడిగించల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

17న రైతాంగ సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న విజయవాడ ధర్నా చౌక్‌లో చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు పిలుపునిచ్చారు. శనివారం ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి ప్రజా సంఘాల కార్యాలయంలో సంఘ నాయకులు గణేష్ అధ్యక్షతన రాజధాని రైతుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. తక్షణమే ఆ నిధుల విడుదలతోపాటు, ఉచిత పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను ఉపసంహరించుకోవాలన్నారు. ట్రూ అప్ చార్జీలను ఎత్తివేయాలన్నారు. వీటితోపాటు తెనాలి డెల్టా ప్రాంతంలో కాలువల ఆధునీకరణ పనులను వెంటనే చేపట్టాలని, పాడి రైతులకు బోనస్ ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్లతో ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు. రైతు సంఘం రాజధాని అధ్యక్షులు కొర్రపోలు ఈశ్వరరెడ్డి, నాయకులు బక్కిరెడ్డి, పి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

అసోసియేట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ నాగూర్ బాషా

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిజిహెచ్ గ్యాస్ట్రోఎంటరాలజీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ నాగూర్‌బాషాను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి ఎస్.వి.ఎల్. నరసింహం ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాగూర్ భాష అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. 2007లో ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసి, కాకినాడ రంగరాయ కళాశాలలో 2013లో జనరల్ మెడిసిన్ పీజీ, ఆంధ్ర మెడికల్ కళాశాలలో గ్యాస్ట్రో ఎంటరాలజీ సూపర్ స్పెషాలిటీ విద్యను డాక్టర్ నాగూర్ భాష అభ్యసించారు. గుంటూరు జి.జి.హెచ్‌లో 2020లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో చేరి ప్రభుత్వ సర్వీస్‌లోకి ప్రవేశించారు కోత కుట్టు లేకుండా ఎన్నో ల్యాప్రోస్కోపీలు సర్జరీలు అధిక సంఖ్యలో చేసి రికార్డును నమోదు చేశారు. చిన్న పిల్లలు మింగిన తాళాలు, బ్యాటరీలు, పిన్నీసులు, గొంతులో కడుపులో ఇరుక్కుపోయిన వస్తువులను ల్యాప్రోస్కోపీ ద్వారా తీసి చిన్నారుల ప్రాణాలను కాపాడారు. అసోసియేట్ ప్రొఫెసర్ విధుల్లో చేరిన డాక్టర్ నాగూర్ భాషాకు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ ఎస్ఎస్‌వి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ హెచ్ఓడి డాక్టర్ అనుమల కవిత, ఇతర విభాగాల డాక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు

విజ్ఞాన్ విద్యార్థినికి రూ.40 లక్షల వేతనంతో అమెజాన్‌లో ఉద్యోగం

ప్రజాశక్తి-గుంటూరు

రేణు అక్షయ, ఆమె తల్లిదండ్రులను అభినందిస్తున్న లావు రత్తయ్య తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన సీఎస్ఈ విద్యార్థిని బయ్యన రేణు అక్షయకు అమెజాన్ కంపెనీలో రూ.40 లక్షల వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగం వచ్చిందని విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రేణు అక్షయ తల్లిదండ్రులైన డాక్టర్ బి.రాజీవ్, బి.పద్మను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లావు రత్తయ్య మాట్లాడుతూ అక్షయ సాధారణ విద్యార్థినిగా విజ్ఞాన్స్ లారాలో అడ్మిషన్ పొంది, నేడు అమెజాన్‌లో రూ.40 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగానికి ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఐటీ రంగంలో మాంద్యం ముంచు కొస్తున్న తరుణంలో ప్రస్తుతం ఐటీ కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేపట్టే పరిస్థితులు లేవన్నారు. అటువంటి పరిస్థితుల్లో కూడా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో సత్తా_చాటారని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు, కళాశాలలో ఉన్నప్పుడే ఉద్యోగం వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి తీర్చిదిద్దటం వల్లే బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు. అనంతరం బయ్యన రేణు అక్షయను లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, అధ్యాపకులు అభినందించారు.

నాటక రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం

నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ - రెండోరోజూ అలరించిన నాటకోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

గుమ్మడి గోపాలకృష్ణను సత్కరిస్తున్న కళాపరిషత్ బృందం

వారం వారం నాటక వారం.. చంద్రన్న వరం.. కార్యక్రమం చేయడానికి ముఖ్యమంత్రి నిర్ణయించడం కళా సంస్థలు, కళాకారులకు గొప్ప అవకాశమని ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్, ప్రముఖ పౌరాణిక నటులు గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. గుంటూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతున్న నాటకోత్సవాలలో భాగంగా రెండోరోజైన శనివారం కార్యక్రమాలను గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. నాటక ప్రదర్శనలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పారితోషికాలు ఇప్పించేందుకు సిఎం చంద్రబాబు సహకారంతో కృషి చేస్తున్నానని చెప్పారు. 27 ఏళ్లుగా గుంటూరు కళాపరిషత్ నాటక రంగాన్ని నిరాటంకంగా కొనసాగించడం అభినందనీయమన్నారు. సభకు గుంటూరు కళాపరిషత్ ఉపాధ్యక్షులు నాయుడు గోపి అధ్యక్షత వహించగా ఆడిటర్ కళాపరిషత్ అధ్యక్షులు పి.వి మల్లికార్జునరావు, కార్యదర్శి పూర్ణ, గౌరవ సలహాదారు ఆలోకం పెద్దబ్బాయి బొల్లేపల్లి శ్రీనివాసరావు, కళాపరిషత్ కార్యవర్గ సభ్యులు పోపూరి శివరామకృష్ణ, ఆవుల సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం గుమ్మడి గోపాలకృష్ణను సత్కరించారు. నాటక ప్రదర్శనల్లో భాగంగా 'అష్టమ వసువు' సాంఘిక పద్య నాటకం ప్రదర్శించారు. పెదకాకాని గంగోత్రి వారు ప్రదర్శించిన ఈ నాటకాన్ని డాక్టర్ బొక్కా శ్రీనివాసరావు రచించగా, నాయుడుగోపి దర్శకత్వం వహించారు.

నేడు 'మట్టిమనిషి' నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో జరుగుతున్న నాటకోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం 7 గంటలకు 'మట్టిమనిషి' నాటకం ప్రదర్శన జరుగుతుందని గుంటూరు కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రసిద్ధ నవలా రచయిత డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి రచించిన మట్టిమనిషి నవలను, ప్రముఖ నాటక రచయిత, అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ నాటకంగా రూపొందించారన్నారు. భారతీయ నవలా సాహిత్యంలో ఉత్తమ నవలగా గుర్తింపు పొందిందని, 14 భాషలలో అనువాదమై దేశవ్యాప్త గుర్తింపు పొందిన నవల 'మట్టిమనిషి' అని తెలిపారు. మట్టికీ మనిషికి ఉన్న అనుబంధాన్ని సమగ్రంగా వివరించే ఈ నాటకాన్ని హైదరాబాద్‌కు చెందిన మైత్రి క్రియేషన్స్ వారు ప్రదర్శిస్తారన్నారు. 50 మంది కళాకారులతో కూడిన ఈ నాటకానికి ఎస్.ఎం.భాషా దర్శకత్వం వహించారన్నారు. కళాభిమానులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు.

విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో..

సంక్రాంతి విశిష్టతను తెలిపే రంగురంగుల రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కోలాటాలతో తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావురత్తయ్య సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించార. ఈ సందర్భంగా వర్సిటీలో పొంగళ్లు పొంగించి, చిన్నారులకు భోగిపళ్లు పోశారు. చెరుకుగడలు అల్లారు. రంగురంగుల ముగ్గులు, భోగి మంటలు, సంక్రాంతి పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బొమ్మల కొలువుతో పండుగ వాతావరణం ఏర్పడింది. హరిదాసు సంకీర్తనలు వినిపించారు. రథం ముగ్గులు ఆకర్షించాయి. గాలిపటాలు, బెలూన్లు ఎగురవేశారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.

కిట్స్ అక్షర్‌లో ...

కిట్స్ అక్షర్ కాలేజిలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ముఖ్య అతిధిగా కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు (జిఎస్ఆర్) ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ కోటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులు ధరించి కళాశాలలో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా రచ్చబండ, ఉయ్యాల ఏర్పాటుచేసి విద్యార్థులు రంగవల్లులతో అలంకరించి చిన్నారులకు భోగిపళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగిరెద్దుల ఆటపాటలు, హరిదాసుల కీర్తనలతో భోగి మంటలతో సందడి చేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు, రంగవల్లుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

సెయింట్ ఆన్స్‌లో..

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ సి.సంధ్య అధ్యక్షత వహించి, పండుగ విశిష్టతను విద్యార్థినులకు వివరించారు. పీజీ అధ్యాపకులు డాక్టర్ పి.వి. నరసింహారావు భోగి, సంక్రాంతి, కనుమ ప్రత్యేకతను వివరించారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టు కున్నాయి. భోగిమంటలు,

గుంటూరు కౌన్సిల్ భేటీపై ప్రతిష్టంభన



గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నిర్వహణపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఈనెల 4న జరిగిన కౌన్సిల్ సమావేశంలో పెద్ద ఎత్తున గలాభా చోటు చేసుకోవడంతో మేయర్ కావటి మనోహర్ నాయుడు సమావేశాన్ని వాయిదా వేశారు. డిప్యూటీ మేయర్ వ్యాఖ్యలకు నిరసనగా 4వ తేదీన జరిగిన సమావేశాన్ని కమిషనర్ పులి శ్రీనివాసులతో పాటు అధికార యంత్రాంగం మొత్తం అర్ధాంతరంగా సమావేశాన్ని బహిష్కరించింది. గుంటూరు చరిత్రలో మొత్తం యంత్రాంగం సమావేశాన్ని బహిష్కరించడాన్ని వైసిపి తప్పుపట్టగా వైసిపి తీరును టిడిపి,జనసేన పార్టీలు తప్పుపట్టాయి. నిబంధనల ప్రకారం కమిషనర్ సమావేశాన్ని బహిష్కరించి వెళ్లరాదని మేయర్ కావటి మనోహర్ నాయుడుతో పాటు వైసిపి కార్పొరేటర్లు తప్పుపట్టారు. వైసిపి అధికారుల పట్ల దూకుడు తగ్గించుకోవాలని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వ్యవహరించడం సరికాదని, టిడిపి కార్పొరేటర్లు వ్యాఖ్యానించారు. 4వ తేదీ నుంచి ఇప్పటివరకు తదుపరి సమావేశంపై కమిషనర్ స్పందించలేదు. మేయర్ కావటి మనోహర్ నాయుడు ఈనెల 17న సమావేశం నిర్వహించాలని కమిషనర్‌కు లేఖ రాశారు. ఆయన లేఖలో 4వ తేదీన జరిగిన ఘటనలను వివరించారు. మేయర్ రాసిన పలు అంశాలను కమిషనర్ పులిశ్రీనివాసులు మళ్లీ తప్పుపట్టినట్టు తెలిసింది. దీంతో మేయర్ లేఖకు కమిషనర్ ఇంత వరకు సానుకూలంగా స్పందించలేదు. దీంతో ఈనెల 17న సమావేశం తిరిగి జరుగుతుందా లేదా అన్న అంశంపై స్పష్టత రాలేదు. ఇప్పటికే పలు మార్లు వాయిదాపడిన సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారన్న అంశంపై ప్రతిష్టంభన ఏర్పడింది. మొత్తంగా కార్పొరేటర్లకు, అధికారులకు మధ్య ఏర్పడిన వివాదం ఎటు దారి తీస్తుందో ఆసక్తికరంగా మారింది. కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ ఉన్న నేపథ్యంలో కార్పొరేటర్ రోషన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కార్పొరేషన్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వినియోగం పూర్తిగా పరిపాలన పరమైన అంశం అని రాయడాన్ని డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు తప్పుపట్టారు. అంతేగాక ఈ పదం ఎవరు రాశారని నిలదీశారు. ఈ పదం ఎలా రాస్తారని ప్రశ్నించారు. ఏం తమాషాగా ఉందా అని వ్యాఖ్యానించారు. ఈ పదం రాయడం ద్వారా కార్పొరేటర్లను, కౌన్సిల్‌ను అవమానింఎడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఏం తమాషా చేస్తున్నారా అని డిప్యూటీ మేయర్ అన్న మాటల్ని కమిషనర్ శ్రీనివాసులు తప్పుపట్టారు. అంతేగాక కమిషనర్ బుడమేరు వరదల సమయంలో కౌన్సిల్ అనుమతి లేకుండా రూ.9 కోట్లు ఖర్చు చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు ఆరోపించారు. కార్పొరేషన్‌లో మెజార్టీ ఉన్న వైసిపి కమిషనర్ తీరును తప్పుపట్టగా వైసిపి తీరును అధికారులు, కూటమి పార్టీలు తప్పుపడుతున్నాయి. వైసిపి హయంలో చేసిన పనులకు సంబంధించి పలు అక్రమాలు జరిగాయని, అయినా వాటికి బిల్లులు మంజూరు చేయించుకోవడం కోసం అధికారులపై ఆ పార్టీ కార్పొరేటర్లు బెదిరింపు ధోరణితో మాట్లాడటం సరికాదని టిడిపి కార్పొరేటర్లు చెబుతున్నారు. నిధుల వినియోగంలో కమిషనర్ అవినీతి, అక్రమాలపై ఆధారాలు ఉంటే బయటపెట్టాలన్నారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతున్నారని, డైమండ్‌బాబు నగరంలోని పలు ప్రాంతాల్లో కబ్జాలకు పాల్పడ్డాడని టిడిపి కార్పొరేటర్లు ఆరోపించారు. డిప్యూటీ మేయర్ చేసిన అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని టిడిపి కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా గత నెల 20వ తేదీన తొలుత కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగా ఆ రోజు ఏజెండాలోని 23 అంశాలకే చర్చకు పరిమితం అయ్యారు. తిరిగి గత నెల 27న సమావేశం నిర్వహించాలని నిర్ణయించినా పలు కారణాలతో ఈనెల 4కి వాయిదా వేశారు. నాల్గో తేదీన కేవలం 31 ప్రశ్నలతో సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. మొత్తం 99 ప్రశ్నలు, 370 ప్రతిపాదనలతో రూపొందించినా ఏజెండా రెండో దఫా సమావేశంలో కూడా కేవలం 8 ప్రశ్నలపైనే చర్చ జరిగి గందరగోళం మధ్య ఏజెండా ఆమోదం పొందకుండానే ముగిసింది. మళ్లీ ఎప్పుడు సమావేశం జరుగుతుందనేదీ ఇంకా స్పష్టత లేదు.

(ఎ.వి.డి.శర్మ)